## అధ్యాయము 11

# ఆహారమును గూర్చిన నియమములు: పవిత్రమైన మరియు అపవిత్రమైన జీవులు

లేవీయకాండము 11వ అధ్యాయము ఈ పుస్తకములోని ఒక క్రొత్త విభాగమును ప్రారంభిస్తుంది. మొదటి ఏడు అధ్యాయములు ప్రత్యక్ష గుడారములో యాజకులు అర్పించవలసిన బలులను గూర్చి మాట్లాడుతున్నాయి. అధ్యాయములు 8 నుండి 10 వరకు చూస్తే యాజకుల ప్రతిష్ఠ మరియు ఆ బలులను అర్పించుటకు వీలుగా ఉండే ప్రత్యక్ష గుడారము యొక్క ప్రతిష్ఠను గూర్చి చెప్తున్నాయి. అధ్యాయము 10లో ఇద్దరు యాజకులు తమ ప్రతిష్ఠ అయిపోయిన తరువాత ప్రత్యక్ష గుడారములో దేవుని ఆజ్ఞలను అనుసరించడములో విఫలమై "వేరొక అగ్ని"ని అర్పించిన విషయమును చదువుతాము. అధ్యాయములు 11 నుండి 15 వరకు చూస్తే బలులను గూర్చిన విషయమును వదిలేసి పవిత్రములు మరియు అపవిత్రములు అనే అంశమును గూర్చి మాట్లాడుతున్నాయి.

అది ఆరంభమవుతుండగా, 11వ అధ్యాయము పవిత్ర మరియు అపవిత్రమైన జీవులను గూర్చి మాట్లాడుతుంది. ఒక బిడ్డకు జన్మనివ్వడం వలన ఒక తల్లి ఎలా అపవిత్రురాలు అవుతుందో 12వ అధ్యాయము వివరిస్తుంది. ఒక వ్యక్తిపై మరియు తన వస్త్రములపై మరియు ఇంటిపై "చర్మవ్యాధి"ని గూర్చి 13 మరియు 14 అధ్యాయములు మాట్లాడుతున్నాయి; మరియు "చర్మ వ్యాధి" ద్వారా ఒకటి లేదా ఒకరు అపవిత్రులు అయితే ఏమి చేయాలో కూడా ఈ అధ్యాయాలు చెప్తున్నాయి. ఆఖరుగా, శరీరములోని స్రావము వలన పురుషుడు లేదా స్త్రీ అపవిత్రులైతే వారు చేయవలసిన పనులను గూర్చి 15వ అధ్యాయము నమోదు చేస్తుంది.

లేవీయకాండము 11లోనే విషయము మారుతుండగా, ఒక క్రొత్త విషయమును గూర్చి చదువరి ముందుగానే సిద్ధపరచబడుతున్నాడు. 10వ అధ్యాయములో, యాజకులు అనువారు "ప్రతిష్ఠింపబడినదాని నుండి లౌకికమైనదానిని, అపవిత్రమైనదానినుండి పవిత్రమైనదానిని వేరుచేయుటకును" ప్రజలకు బోధించడానికి యాజకులకు బాధ్యత అప్పగింపబడెను (10:10). "పవిత్రమైన మరియు అపవిత్రమైన"

వాటికి వ్యత్యాసములను ఇశ్రాయేలీయులు అర్థము చేసుకొనునట్లు యాజకులు వారికి బోధించవలసిన సంగతులు 11 నుండి 15 అధ్యాయములలో చూడవచ్చు.

పవిత్రమైన మరియు అపవిత్రమైన వాటిని గూర్చిన చర్చకు కేటాయించిన స్థలమునుబట్టి చూస్తే దేవుడు దానిని ముఖ్యమైనదిగా ఎంచాడు అని తెలుస్తుంది. నిర్దేషములు ఎందుకు ఇవ్వబడినవి? ఆ ప్రశ్నను తరువాత చూద్దాం. మొదటిగా, దేవుడు ఏమి చెప్పాడో అనేది అర్థము చేసుకోవడం ముఖ్యం; అప్పుడు ఆయన ఎందుకు అవి చెప్పాడో చదువరి అర్థము చేసుకొనుటకు ప్రయత్నించవచ్చు.

పవిత్రత మరియు అపవిత్రతను నిర్వచించుటలో, పవిత్రములుగా మరియు అపవిత్రములుగా ఎంచబడుతున్న జంతువులు, పక్షులు, జలచరములు మరియు కీటకముల జాబితాను తెలుపుతూ ఈ అధ్యాయము మొదలవుతుంది. దీని తరువాత, మానవులచే అపవిత్రత ఎలా సోకుతుందో దాని గూర్చిన వివరణ ఇస్తుంది, అలాగే అట్టి కార్యము జరిగినప్పుడు ఏమి చేయాలో కూడా దానికి విరుగుడు చెప్తుంది.

పవిత్రమైన జంతువులను గుర్తిస్తూ ఈ అధ్యాయము ముగుస్తుంది. తన ప్రజలు ఏవి తినుటకు అనుమతించబడ్డారో ఏవి తినుటకు నిషేధించబడ్డారో దేవుడు నిర్వాచిస్తున్నాడు (11:46, 47).

## ఆహారమునకు అంగీకారయోగ్యమైన జంతువులను గుర్తించడం

## (11:1-23)

### విభాగము 1: జంతువులు (11:1-8)

**1మరియు యెహోవా మోషే అహరోనులకు ఈలాగు సెలవిచ్చెను 2మీరు ఇశ్రాయేలీయులతో ఇట్లనుడి భూమిమీదనున్న జీవులన్నిటిలోను మీరు ఈ జీవులను మాత్రము తినవచ్చును; 3జంతువులలో ఏది డెక్కలు గలదై నెమరువేయునో దాని తినవచ్చును గాని 4నెమరు వేయు వాటిలోను రెండు డెక్కలుగల వాటిలోను వీటిని తినకూడదు, ఒంటె నెమరువేయును గాని దానికి రెండు డెక్కలు లేవు గనుక అది మీకు అపవిత్రము. 5పొట్టి కుందేలు నెమరువేయును గాని దానికి రెండు డెక్కలు లేవు గనుక అది మీకు అపవిత్రము. 6కుందేలు నెమరు వేయును గాని దానికి రెండు డెక్కలు లేవు గనుక అది మీకు అపవిత్రము. 7పంది విడిగానుండు రెండు డెక్కలు గలదిగాని అది నెమరువేయదు గనుక అది మీకు అపవిత్రము. 8వాటి మాంసమును మీరు తినకూడదు; వాటి కళేబరములను ముట్టకూడదు; అవి మీకు అపవిత్రములు.**

పవిత్రతను గూర్చిన దేవుని నిర్దేశములు పవిత్రమైన మరియు అపవిత్రమైన జంతువులను గూర్చి మాట్లాడడముతో మొదలవుతుంది.[1]

**వచనము 1.** ఈ క్రింద తెలుపుతున్న అర్హతలు మూలముగా దేవుని నుండి వచ్చినవే మరియు అవి **మోషే మరియు అహరోను**లకు ఇవ్వబడినవి అని మొట్టమొదటిగా ఈ వాక్యభాగము తెలుపుతుంది. మోషే ఒక గొప్ప ధర్మశాస్త్రమును

ఇచ్చినవానిగా ఉండగా, అహరోను మాత్రము దేవునిచే ఏర్పరచబడి దేవుని ప్రజలు అనుసరించవలసిన న్యాయవిధులను వారికి బోధించుటకు ఎన్నుకోబడిన ప్రధాన యాజకుడు.

**వచనములు 2, 3.** పాతనిబంధనలో, "పవిత్ర" మరియు "అపవిత్ర"మైన జంతువుల విభజన నోవాహు కాలమునకు వెళ్తుంది (ఆది. 7:2, 3, 8; 8:20), కాని ఒక జంతువును "పవిత్రమైనది"గా పరిగణించుటకు గల వివరణ ఈ స్థలములో బయలుపరచినంత వరకు మునుపు తెలియదు. దేవుడు ఈ క్రింది నియమమును తెలుపుతూ వీటి వివరణను మొదలుపెట్టాడు: ఇశ్రాయేలీయులకు ఒక జంతువు ఇశ్రాయేలీయులకు ఆహారంగా ఉండాలంటే రెండు విషయాలు అవసరం; అనగా, ఈ రెండు లక్షణములుగల జంతువులను మాత్రమే "పవిత్రమైనవి"గా పరిగణించవచ్చును. ఈ రెండు లక్షణములేవనగా **డెక్కలు** కలిగి ఉండాలి మరియు తమ ఆహారమును **నెమరువేయాలి**. కాగా, పవిత్రమైన జంతువులలో ఇశ్రాయేలీయులు బలులుగా అర్పించే జంతువులు - పశువులు, గొర్రెలు, మరియు మేకలు - అలాగే దుప్పి మరియు లేడి వంటి అడవి జంతువులు కూడా ఉన్నాయి.

లేవీయకాండము 11వ అధ్యాయమునకు ద్వితీయోపదేశకాండము 14వ అధ్యాయము సమాంతరముగా ఉంది, అక్కడ కూడా పవిత్రమైన మరియు అపవిత్రమైన జంతువులను గూర్చిన చర్చ చూడవచ్చు. అక్కడ చూస్తే, "ఎద్దు, గొఱ్ఱపిల్ల, మేకపిల్ల, దుప్పి, ఎఱ్ఱ చిన్నజింక, దుప్పి, కారుమేక, కారుజింక, లేడి, కొండగొఱ్ఱ" అనువాటిని తినవచ్చును అని వ్రాసియుంది (ద్వితీ. 14:4, 5).

**వచనములు 4-7.** పవిత్రముగా ఎంచబడగల కొన్ని జంతువులు ఎందు నిమిత్తము అపవిత్రములుగా ఉన్నాయి అని వివరిస్తూ ఈ వాక్యభాగము ఈయీ నియమములను అన్వయింపజేస్తుంది. ఒక జంతువు పవిత్రమైనదిగా ఎంచబడాలంటే ఈ రెండు లక్షణములు కూడా అవసరము అని దేవుడు చెప్పాడు. వీటిలో ఒకటే ఉంటే ఆ జంతువును పవిత్రమైనదిగా ఎంచుటకు అది సరిపోదు.

నాలుగు ప్రత్యేకమైన జంతువులు ఎందు నిమిత్తము **అపవిత్రములు** అనే విషయాన్ని వాక్యభాగము మనకు తెలుపుతుంది: **ఒంటె**, దానికి రెండు డెక్కలు లేవు గనుక అపవిత్రము (11:4); **పొట్టి కుందేలు**కు[2] రెండు డెక్కలు లేనందున అది కూడా అపవిత్రము (11:5); **కుందేలు**కు[3] రెండు డెక్కలు లేనందున అదియు అపవిత్రము (11:6); మరియు **పంది** తన **ఆహారమును నెమరువేయదు** గనుక అది అపవిత్రము (11:7).

**వచనము 8.** అప్పుడు నియమము ఒక కట్టడగా ఇవ్వబడింది. **వాటి** [అపవిత్రమైన] **మాంసమును మీరు తినకూడదు; వాటి కళేబరములను ముట్టకూడదు** అని దేవుడు చెప్పాడు. ఈ మాటలలో రెండు విషయాలు గమనార్హం: (1) ఈ నియమము యొక్క ప్రకటనకు - "వాటి మాంసమును మీరు తినకూడదు" - మరియు పది ఆజ్ఞలలో మనము చూసే ఇతర నిబంధనల రూపము కూడా ఒకటేలా ఉన్నాయి (ఉదాహరణకు, "వ్యభిచరింపకూడదు"). ఈ నియమముల విషయములో దేవుడు చాలా ఖండితముగా ఉన్నాడు. (2) బ్రతికియున్న అపవిత్ర జంతువును ముట్టడం వలన ఒకరు అపవిత్రము కాలేరు. (ఒకవేళ ఇదే అయితే, ఇశ్రాయేలీయులు ఒంటెలపై,[4] గుఱ్ఱములపై, లేదా

గాడిదలపై ప్రయాణించేవారే కాదు.) అయినప్పటికీ, చచ్చిన అపవిత్రమైన జంతువును ముడితే ఒకరు అపవిత్రులు అయ్యేవారు.[5]

## విభాగము 2: జలచరములు (11:9-12)

**[9]జలచరములన్నిటిలో వీటిని తినవచ్చును; సముద్రములో నేమి, నదులలో నేమి, యే నీళ్లలోనేమి, వేటికి రెక్కలు పొలుసులు ఉండునో వాటిని తినవచ్చును. [10]సముద్రములలోనేమి, నదులలోనేమి, సమస్త జలచరములలోను సమస్త జలజంతువులలోను వేటికి రెక్కలు పొలుసులు ఉండవో అవన్నియు మీకు హేయములు; [11]అవి మీకు హేయములుగానే ఉండవలెను. వాటి మాంసమును తినకూడదు, వాటి కళేబరములను హేయములుగా ఎంచుకొనవలెను. [12]నీళ్లలో దేనికి రెక్కలు పొలుసులు ఉండవో అది మీకు హేయము.**

పవిత్రమైన మరియు అపవిత్రమైన జలచరముల మధ్యగల వ్యత్యాసమును నిర్వచిస్తూ దేవుడు ముందుకు కొనసాగాడు.

**వచనము 9.** పవిత్రమైన జంతువులకు రెండు అర్హతగల లక్షణములు ఉన్నట్లుగానే, పవిత్రమై యుండి తద్వారా దేవుని ప్రజలకు ఆహారముగా ఉండే జలచరములకు కూడా రెండు లక్షణములు ఉన్నాయి: వాటికి **రెక్కలు** ఉండాలి, మరియు **పొలుసులు** ఉండాలి. ఈ నియమము పెంకుగల చేపలను మరియు మలుగు చేపలను ఇశ్రాయేలీయుల ఆహారము నుండి నిషేధించింది. నీటిలో స్వేచ్ఛగా తిరుగాడే చేపలు పవిత్రమైనవి కాగా అపవిత్రమైన చేపలు ఎక్కువ శాతము అడుగుభాగములో ఉండేవి అని R. Laird Harris అన్నాడు.[6] ఇదే నియమము నేడు ఉత్తర అమెరికాలో నివసించేవారికి గనుక వర్తిస్తే, వారు క్రాప్పీ, బ్రీమ్, బాస్, మరియు జల్ల చేపల వంటి కొన్ని రకములైన చేపలనే తినేవారు - కాని వాలుగలను మరియు మర్రచేపలను తినేవారు కారు, ఎందుకంటే వీటికి పొలుసులు ఉండవు గనుక.

**వచనములు 10-12. నీటిలో** నివసిస్తూ **రెక్కలు మరియు పొలుసులు** లేనివన్నీ కూడా అపవిత్రములే. వాటిని **హేయములు**గా మరియు **అపవిత్రము**గా ఎంచాలి. అపవిత్రములైన నేల జంతువుల వలెనే, ఈ అపవిత్రమైన జీవులను భుజించకుండా ఇశ్రాయేలీయులు జాగ్రత్తపడాలి. నిజానికి, వాటిని వారు **హేయములుగా** ఎంచి వాటి **కళేబరము**లను హేయములుగా చూడాలి.

## విభాగము 3: పక్షులు (11:13-19)

**[13]పక్షులలో వీటిని హేయములుగా ఎంచుకొనవలెను. వీటిని తినవద్దు ఇవి హేయములు; పక్షిరాజు, పెద్ద బోరువ, [14]క్రౌంచపక్షి, గద్ద, తెల్లగద్ద, ప్రతివిధమైన గద్ద, [15-17]ప్రతివిధమైన కాకి, నిప్పుకోడి, కపిరిగాడు, కోకిల, ప్రతివిధమైన డేగ, [18]పైగిడికంటె, చెరువుకాకి, గుడ్లగూబ, హంస, గూడబాతు, నల్లబోరువ, [19]సంకుబుడి కొంగ, ప్రతివిధమైన కొంగ, కుకుడుగువ్వ, గబ్బిలము.**

కొన్ని పక్షులు కూడా అపవిత్రములే అని దేవుడు తదుపరి బయలుపరచాడు.

**వచనములు 13-19. పక్షులలో**ని అపవిత్రతను గూర్చి మాట్లాడుతూ, పవిత్రములుగా ఎంచవలసిన పక్షుల జాబితాను కూడా పొందుపరచాలని దేవుడు అంతగా పట్టించుకోలేదు, అలాగే కొన్ని పక్షులు ఎందునిమిత్తము పవిత్రములు మరికొన్ని ఎందుకు అపవిత్రములు అనే దానికి కారణమును కూడా తెలుపలేదు. కాని, ఇరువది రకములైన అపవిత్ర పక్షులను మాత్రమే ఆయన చెప్పాడు. ఇక్కడ జాబితాలో తెలుపబడిన పక్షులలో అధికశాతమైనవి "మాంసమును తినేవి"లా ఉన్నాయి అని ఒకరు ఆలోచించవచ్చు. అనగా, వారి ఆహారము ఎక్కువ శాతము మృతమైన జంతుకళేబరములు (**పక్షిరాజు**; 11:13), చిన్న చిన్న జీవులు (**గద్ద** మరియు **కోకిల**; 11:14-17), లేదా చేపలు (**సంకుబుడి కొంగ**; 11:19). నాలుగుసార్లు ఈ వాక్యభాగము ఒక పక్షిని పేర్కొని తరువాత **ప్రతివిధమైన** అనే మాటతో వాటిలోని రకములను గూర్చి మాట్లాడుతుంది (11:14-17, 19). సుస్పష్టముగా, సదరు పక్షిజాతిలోని మిగిలిన పక్షులన్నిటినీ కూడా అపవిత్రములుగానే ఎంచాలని చెప్పుటకు ఈ విషయము పేర్కొనబడినట్లుగా అనిపిస్తుంది.

ఈ జాబితాలో పేర్కొన్న **గబ్బిలము** అనేది (11:19) పక్షి కాదు; అది ఒక క్షీరద (పాలిచ్చు జంతువు). నిజానికి, ఈ వాక్యభాగము శాస్త్రీయ ఖచ్చితత్వమును అంతగా పట్టించుకోలేదు. గబ్బిలములకు పక్షులకు సమీప లక్షణాలు చాలా ఉన్నాయి. ఈ అధ్యాయములో పేర్కొన్న ఇతర జీవుల విషయములోవలే, ఈ వాక్యములోని కొన్ని పదాలకు అర్థాలను కనుగొనడం చాలా కష్టం. CEV అనువాదము ఈ మాటలను, "గద్దలు, రాబందులు, గూళులు, కాకులు, ఉష్టపక్షి, డేగ, ఒక రకపు సముద్రపు పక్షి, గుడ్లగూబలు, గూడకొంగలు, పొడుగు ముక్కుగల కొంగలు, నారాయణపక్షులు, కూకుడుగువ్వలు, మరియు గబ్బిలములు కూడా హేయములు గనుక వాటిలో దేనినైనా తినకుండునట్లు మీరు నిషేధించబడ్డారు" అని అనువదించారు (11:13-19).

బహుశా, ఈ జాబితాలో పేర్కొనని పక్షులు ఏవైనా పవిత్రమైనవే గనుక వాటిని తినవచ్చును అని ఇశ్రాయేలీయులు భావించి ఉంటారు. ఈ జాబితాలో యిచ్చపూర్వకముగా ప్రస్తావించనివి పావురములు మరియు గువ్వలు, బహుశ ఇవి పవిత్రములుగా ఎంచబడినవే గనుక వాటిని ప్రత్యక్షగుడారములో బలులకు ఉపయోగించవచ్చును.

## విభాగము 4: రెక్కలు గల పురుగులు (11:20-23)

**[20]రెక్కలుకలిగి నాలుగుకాళ్లతో చరించు చరములన్నియు మీకు హేయములు.**
**[21]అయితే నాలుగుకాళ్లతో చరించుచు నేల గంతులువేయుటకు కాళ్లమీద తొడలు గల పురుగులన్ని తినవచ్చును. [22]నేత మిడతగాని చిన్న మిడతగాని ఆకుమిడతగాని మిడతలలో ప్రతివిధమైనది తినవచ్చును. [23]నాలుగు కాళ్లుగల పురుగులన్నియు మీకు హేయములు.**

ఈ బేధము ఆధునిక శ్రోతలు కొంచెము వింతగా చూడవచ్చును కాని, ఇక్కడి

నియమములు పవిత్రమైన మరియు అపవిత్రమైన పురుగులను గూర్చి కూడా మాట్లాడుతున్నాయి.

**వచనము 20.** మరలా, దేవుడు ఈ ప్రకటనతో తన నియమమును తెలుపుతున్నాడు: **రెక్కలుకలిగి నాలుగుకాళ్లతో చరించు చరములన్నియు మీకు హేయములు.** ఈ వచనములోని "రెక్కలుగలిగి" అని ఉన్న పురుగులు (అలాగే 21 మరియు 23 వచనములలోని పురుగులు) అక్షరాలా "రెక్కలు గలిగి సమూహముగా ముసురుకొనేవి" అని అర్థము. మామూలుగా చూస్తే పురుగులు అపవిత్రములు కాబట్టి వాటిని ఆహారముగా భుజించకూడదు.

**వచనములు 21, 22.** ఈ నియమమునకు మినహాయింపులు ఈ రెండు వచనములలో ఇవ్వబడినవి. తినదగిన ("పవిత్రమైన" పురుగులు) **రెక్కలుగల** పురుగులు **నేత మిడత, చిన్న మిడత, ఆకుమిడత** మరియు **అన్ని మిడతలు**. "చిన్న మిడత" స్థానములో "బోడి మిడత" అని ఉంది (NRSV; ESV). ఈ నాలుగు హెబ్రీ పదములను REB అనువాదము పలువిధములైన మిడతలుగా అనువదించింది: "వీటిలో మీరు ప్రతివిధమైన గొప్ప మిడతను, ప్రతివిధమైన పెద్ద తలగల మిడతను, ప్రతివిధమైన పచ్చని మిడతను, మరియు ప్రతివిధమైన అరణ్య మిడతను తినవచ్చు" అని అనువదించింది.

"మిడతలను, లేదా యిలకోడి, లేదా జట్టిమీదటలను ఎవరు తింటారు?" అని చదువరి స్పందించవచ్చు. నిజానికి, చరిత్రలో చూస్తే ప్రజలు ఇట్టి పురుగులను తింటూనే ఉన్నారు. బాప్తిస్మమిచ్చు యోహాను "మిడతలు మరియు అడవి తేనే" తింటూ జీవించాడు (మత్తయి 3:4). "ఆహారముగా, సమీప తూర్పు ప్రాంతములో మిడతలను సహస్రాబ్దిగా తింటూనే ఉండేవారు. అష్షూరు దేశమునకు ఆఖరు చక్రవర్తియైన అశూర్ బనిపాల్ చక్రవర్తి (సుమారు క్రీ.పూ. 669-627) యొక్క రాజభవనములోని ఒక రాజరిక విందు దృశ్యమును చూస్తే, అతిథులు తినుటకు సేవకులు పుల్లలకు గుచ్చబడియున్న మిడతలను తెస్తున్నట్లుగా ఉంది" అని R. K. Harrison పేర్కొన్నాడు.[7]

**వచనము 23.** ఈ నియమమును పునఃప్రకటిస్తూ, అనగా ఇతర పురుగులు అన్నీ - ప్రత్యేకముగా, **నాలుగు కాళ్లుగల పురుగులన్నియు** - తినుటకు పనికిరావు; అవి అపవిత్రములు అని చెప్తూ ఈ భాగము ముగుస్తుంది.

అపవిత్రమైన ఆహారమును భుజించడం వలన ఎట్టి శిక్షను కూడా దేవుడు ఇక్కడ చెప్పలేదు అని వ్యాఖ్యాతలు సూచిస్తుంటారు. ఈ విభాగములోని ఇతర నియమములను బట్టి చూస్తే, అపవిత్రమైన ఆహారమును భుజించడం వలన ఒకరు అపవిత్రులుగా అవుతారు అని మనము ఆనుకొనవచ్చునని కూడా వారు సూచిస్తున్నారు. మరలా పవిత్రముగా మారాలంటే, అపవిత్రమైన దానిని ఒకదానిని ముట్టినప్పుడు ఒక వ్యక్తి అపవిత్రుడైతే ఎట్లు మరలా పవిత్రుడు కాగలడో అదే విధానమును ఇక్కడ కూడా అనుసరించవలసి ఉంటుంది.[8]

## అపవిత్రపరచబడుట మరియు దానితో వ్యవహరించడం (11:24-40)

### అపవిత్రమైన జంతువుల ద్వారా అపవిత్రపరచబడడం (11:24-28)

ఈ వాక్యభాగము యొక్క దృష్టి ఏమి తినవచ్చు మరియు ఏమి తినకూడదు అను విషయము నుండి ఇశ్రాయేలీయులు ఏమి చేయుట ద్వారా అపవిత్రులవుతారో అను విషయము మీదికి మళ్లుతుంది. అలా జరిగినప్పుడు వారు ఏమి చెయ్యాలో దేవుడు వారికి తెలిపాడు. ఈ నియమములను మూడు కథనముల ద్వారా క్రోడీకరించవచ్చు. (1) చచ్చిన అపవిత్రమైన జంతువు యొక్క కళేబరమును ముట్టుట ద్వారా ఒకడు అపవిత్రుడవుతాడు. (2) నీటితో కడుగుకొనుట మరియు కొంత కాలము వేచియుండుట ఈ అపవిత్రతకు పరిష్కారమైయున్నది. (3) చచ్చిన జంతువులు వస్తువులను కలుషితము చేసేవి, మరియు అలా కలుషితము చేయబడిన వస్తువులను శుద్ధి చేయవలసి వచ్చేది. అది సాధ్యపడకపోతే, అట్టి వస్తువులను నాశనం చేయవలసి వచ్చేది.

**[24]వాటివలన మీరు అపవిత్రులగుదురు వాటి కళేబరములను ముట్టిన ప్రతివాడు సాయంకాలము వరకు అపవిత్రుడగును. [25]వాటి కళేబరములలో కొంచెమైనను మోసిన ప్రతివాడు తన బట్టలు ఉదుకుకొని సాయంకాలమువరకు అపవిత్రుడగును. [26]రెండుడెక్కలు గల జంతువులన్నిటిలో విడిగా చీలిన డెక్కలు లేకయు, నెమరు వేయకయు నుండునవి మీకు అపవిత్రములు, వాటి కళేబరములను ముట్టిన ప్రతివాడు అపవిత్రుడగును. [27]నాలుగు కాళ్లతో నడుచు సమస్త జీవరాసులలో ఏవి అరకాలితో నడుచునో అవన్నియు అపవిత్రములు; వాటి కళేబరములను ముట్టిన ప్రతివాడు సాయంకాలమువరకు అపవిత్రుడగును; [28]వాటి కళేబరమును మోసిన ప్రతివాడు తన బట్టలు ఉదుకుకొని సాయంకాలమువరకు అపవిత్రుడగును; అవి మీకు అపవిత్రమైనవి.**

**వచనములు 24, 25.** చచ్చిన అపవిత్రమైన జంతువులను ముట్టడం ద్వారా ఒకరు అపవిత్రులు అవుతారు అని ఈ వచనములు బోధిస్తున్నాయి. **వాటివలన . . . మీరు అపవిత్రులగుదురు** అంటే అపవిత్రమైన అన్ని జీవులను గూర్చి మాట్లాడుతున్నట్లుగా అనిపిస్తుంది - జంతువులు, జలచరములు, పక్షులు మరియు రెక్కలుగల పురుగులు - అన్నీ కూడా 11:3-23 పేర్కొనబడినవి. "వాటివలన మీరు అపవిత్రులగుదురు" అనే ప్రతిపాదన తరువాత వచ్చే ఉపవాక్యం చేత సమర్థించబడినది. ఒకడు **వాటి కళేబరములలో ముట్టిన ప్రతివాడు . . . కొంచెమైనను మోసిన ప్రతివాడు** అపవిత్రుడగును. కళేబరములను మోయుటతో బట్టలు ఉదుగుకోవడం కలపబడింది గనుక, వీటికి విరుగుడులలో కూడా కొంచెం వ్యత్యాసములు ఉండవచ్చు. ఒకరు కేవలము ఒక కళేబరమును ముడితే, వాడి వస్త్రములు దానిలో పాల్గొననట్లు; కాని ఒకడు దానిని మోస్తే, అట్టివాడు తన **వస్త్రములను ఉదుగుకొనవలెను** అలాగే తన చేతులను కడుక్కోవాలి. రెండు సందర్భములలో కూడా, అపవిత్రమైన దానిని ముట్టుట వలన ఒకరికి ప్రాప్తించేది అపవిత్రతే అని తెలుస్తుంది. ఇలా అపవిత్రమైన వాడు **సాయంకాలము వరకు** వేచి ఉండాలి లేదా **సాయంకాలము వరకు అపవిత్రుడై** ఉండాలి.

అపవిత్రమైన స్థితిలో ఎవరు కూడా ప్రత్యక్ష గుడారపు పరిసరములలో ప్రవేశించడం కాని లేదా బలి అర్పణలలో పాలుపొందడం కాని చేయకూడదు.

అలాంటి నియమంలో కొంత అసౌకర్యం ఉంది, కాని స్పష్టముగా కడుగుకోవడం మరియు వేచి ఉండడం అనేవి తీవ్రమైన శిక్షలు అయితే కాదు. కాగా, పవిత్రత విషయములో చాలా ఖండితముగా ఉండే దేవుడు మరణదండన పాత్రమైన వ్యభిచారము వంటి పాపములను విస్మరించినంత పరిమాణములో ధార్మిక పవిత్రత విషయమును విస్మరించలేదు అని ఒకరు సారాంశముగా చెప్పవచ్చు.

**వచనము 26. అపవిత్రమైన** జంతువును (పవిత్రమైన జంతువుకు ఉండవలసిన రెండు లక్షణములు కలిగి ఉండని జంతువు) ముట్టిన ప్రతివాడు కూడా **అపవిత్రుడే** అని ఈ వచనము చెప్తున్నట్లుగా ఉంది. అయినప్పటికీ, ఈ సందర్భములో ఈ నియమము సదరు అపవిత్ర జంతువు యొక్క కళేబరమును గూర్చి చెప్తుందని గమనించాలి.

**వచనములు 27, 28.** ఒకరిని **అపవిత్రులుగా** చేయునటువంటి మరొక విధమైన అపవిత్ర జంతువులు ఏవనగా **అరకాలితో నడచుచు** నాలుగు పాదములు గల అడవి జంతువులు - కుక్కలు, సింహములు మరియు ఎలుగుబంటులు. ఇతర సందర్భములలో వలెనే, అట్టి జంతువును ముట్టడం ద్వారా అపవిత్రత రాదు, కాని వాటి **కళేబరములను** ముట్టడం ద్వారా అపవిత్రత సంక్రమిస్తుంది. అట్టి అపవిత్రతకు విరుగుడు ముట్టినవాడు తన **వస్త్రములను** ఉదుగుకొని **సాయంకాలము** వరకు, అనగా క్రొత్త దినము ప్రారంభమగువరకు వేచి ఉండడం.

## అపవిత్రమైన నేలను ప్రాకు జంతువుల

## ద్వారా అపవిత్రపరచబడడం (11:29-38)

**[29]నేలమీద ప్రాకు జీవరాసులలో మీకు అపవిత్రమైనవి ఏవేవనగా, చిన్నముంగిస,
చిన్నపందికొక్కు, ప్రతి విధమైన బల్లి, [30]ఊసరవెల్లి, నేలమొసలి, తొండ, సరటము, అడవి
యెలుక. [31]ప్రాకువాటిలో ఇవి మీకు అపవిత్రములు; ఇవి చచ్చిన తరువాత వీటిని ముట్టిన
ప్రతి వాడు సాయంకాలమువరకు అపవిత్రుడగును. [32]వాటిలో చచ్చిన దాని కళేబరము
దేనిమీద పడునో అది అపవిత్రమగును. అది చెక్కపాత్రయేగాని బట్టయేగాని చర్మమే గాని
సంచియేగాని పనిచేయు ఉపకరణము ఏదియుగాని అయినయెడల దానిని నీళ్లలో
వేయవలెను. అది సాయంకాలమువరకు అపవిత్రమైయుండును; తరువాత అది పవిత్ర
మగును. [33]వీటిలో ఏదైనను మంటిపాత్రలో పడినయెడల దానిలోనిదంతయు
అపవిత్రమగును; మీరు దానిని పగుల గొట్టవలెను. [34]తినదగిన ఆహారమంతటిలో
దేనిమీద ఆ నీళ్ళు పడునో అది అపవిత్రమగును. అట్టి పాత్రలో త్రాగిన యే పానీయమును
అపవిత్రము. [35]వాటి కళేబరములలో కొంచెము దేనిమీదపడునో అది అపవిత్రమగును.
అది పొయ్యియైనను కుంపటియైనను దానిని పగులగొట్టవలెను. అవి అపవిత్రములు,
అవి మీకు అపవిత్రములుగా ఉండవలెను. [36]అయితే విస్తారమైన నీళ్లుగల ఊటలోగాని
గుంటలోగాని కళేబరము పడినను ఆ నీళ్లు అపవిత్రములు కావు గాని కళేబరమునకు
తగిలినది అపవిత్ర మగును. [37]వాటి కళేబరములలో కొంచెము విత్తుకట్టు**

**విత్తనములమీద పడినను అవి అపవిత్రములు కావు గాని [38]ఆ విత్తనములమీద నీళ్లు పోసిన తరువాత కళేబరములో కొంచెము వాటిమీద పడినయెడల అవి మీకు అపవిత్రములగును.**

వాక్యభాగములోని ఈ భాగము అపవిత్రమైన వాటిలోని వేరొక విభాగమును మొదలుపెడుతుంది: "నేలనుప్రాకు" జీవరాశులు ("ప్రాకునవి"; KJV). ఈ జీవులను 42వ వచనము "తమ కడుపుతో చరించునవి, నాలుగుకాళ్లతో చరించునవి, చాలా కాళ్లు గలవి" అని అదనముగా చెప్తుంది, మరియు (సూచనప్రాయముగా) "నేలమీద ప్రాకు జీవరాశులన్నియు" అని అర్థము.[9]

**వచనములు 29, 30.** ఈ వాక్యభాగము మొదటిగా నేలమీద **ప్రాకు జీవరాసులను** గూర్చి ఇస్తుంది: **చిన్నముంగిస, చిన్నపందికొక్కు, ప్రతి విధమైన బల్లి, ఊసరవెల్లి, నేలమొసలి, తొండ, సరటము మరియు అడవి యెలుక.** ఈ పదములలో ఎట్టి జంతువులను గూర్చి చెప్తున్నారో అనేదానిపై కొంత అనిశ్చిత ఉంది. NIVలో, "నేలమీద ప్రాకు జంతువులలో, ఇవి మీకు అపవిత్రము: ముంగిస, ఎలుక, ప్రతివిధమైన పెద్ద బల్లి, తొండ, ఒక విధమైన బల్లి, గోడపై పాకు బల్లి, ఉడుము, మరియు ఊసరవెల్లి" అని అనువదించింది. ఇవన్నియు కూడా అపవిత్రములే అని దేవుడు చెప్పాడు; వాటిని తినకూడదు.

**వచనము 31.** దేవుడు చాలా ప్రసిద్ధమైన అంశాన్ని పునఃప్రస్తావించాడు: ఈ **అపవిత్రమైన . . . నేలను ప్రాకు** జంతువుల కళేబరములలో ఒకదానినైనను ఒకడు ముట్టినయెడల, అట్టివాడు **సాయంత్రము వరకు అపవిత్రుడు** అని చెప్పాడు.

**వచనము 32.** నేలను ప్రాకు ఈ జంతు కళేబరముల వలన సంక్రమించే అపవిత్రత కేవలము మానవులను మాత్రమే అపవిత్రపరచదు; అది తాకిన సమస్తమును అపవిత్రపరుస్తుంది - **అది చెక్కపాత్రయేగాని బట్టయేగాని చర్మమే గాని సంచియేగాని పనిచేయు ఉపకరణము ఏదియుగాని** అపవిత్రము. నేలను ప్రాకు అపవిత్రమైన జంతువును ఏదైనా ముడితే, దానిని కడగాలి మరియు **సాయంత్రము వరకు అపవిత్రము.** ఆ తరువాత దానిని మరలా ఉపయోగించవచ్చు.

**వచనము 33.** ఒకవేళ నేలను ప్రాకు జంతువు యొక్క కళేబరము **మంటిపాత్రలో పడినయెడల**, దానిని తాకిన ప్రతి ఒక్కటి **అపవిత్రమే**, మరియు ఆ **పాత్రను** విరుగగొట్టాలి. సాధారణంగా, దేనినైనా కడిగితే దానిలోని అపవిత్రత అనే అంటు పోతుంది, కాని మంటిపాత్రకు ఉండే చిన్నచిన్న రంధ్రముల వలన దానిని పరిపూర్ణముగా శుభ్రపరచుట కష్టము అని ఈ నియమము భావిస్తున్నట్లుగా అనిపిస్తుంది. కాబట్టి, చేయవలసిన ఒకే పని ఆ పాత్రను పగులగొట్టడమే (చూడండి 6:28).

**వచనము 34.** ఈ విధముగా అపవిత్రపరచబడిన **నీరు** పడిన **ఆహారము** మొత్తము **అపవిత్రమౌతుంది**; అలాగే, ఈ జీవులలో దేనినైనా ముట్టినయెడల **అట్టి పాత్రలో త్రాగిన యే పానీయమును అపవిత్రము.** ఈ సందర్భములో, నేలను ప్రాకు అపవిత్రమైన జంతుకళేబరమును ముట్టిన ఏదేని పాత్రలోని నీరు లేదా వేరే ద్రవమేదైనా సరే అపవిత్రము, మరియు అట్టి అపవిత్రమైన పాత్రలోని నీరు తగిలిన ఆహారము అంతయు కూడా అపవిత్రమే అని ఈ వచనము చెప్తున్నట్లుగా ఉంది.

**వచనములు 35-38.** నేలను ప్రాకు అపవిత్రమైన జంతువులను గూర్చిన అనేకమైన ప్రత్యేక సందర్భములు ఇక్కడ వివరించబడినవి.

*ప్రశ్న:* నేలను ప్రాకు అపవిత్రమైన ఈ జంతువుల కళేబరము, లేదా **వాటి కళేబరములలో కొంచెము** ఒకవేళ **పొయ్యిమీదైనను కుంపటిమీదైనను** పడితే పరిస్థితి ఏమిటి?

*11:35 నుండి జవాబు:* ఆ పొయ్యి లేదా కుంపటి శాశ్వతముగా అపవిత్రము; వాటిని నాశనము చేయాలి.

*ప్రశ్న:* నేలను ప్రాకు అపవిత్రమైన ఈ జంతువుల **కళేబరము విస్తారమైన నీళ్లుగల ఊటలోగాని గుంటలోగాని** పడితే ఏమౌతుంది? ఆ ఊట లేదా గుంట అపవిత్రమై మానవ ఉపయోగము కోసం పనికిరాదు?

*11:36 నుండి జవాబు:* లేదు, ఆ ఊటను లేదా గుంటను వాడవచ్చును; అపవిత్రమైన దాని వలన అది అపవిత్రపరచబడదు. అది ఆ విధముగా అపవిత్రపరచబడకపోవుటకు గల కారణము ఊటలోని లేదా గుంటలోని నీరు సహజముగానే మాటిమాటికి తిరిగి భర్తీ చేయబడతాయి, ఫలితముగా ఆ అపవిత్రత అనేది వేగంగా అదృశ్యమౌతుంది.[10]

*ప్రశ్న:* నేలను ప్రాకు అపవిత్రమైన ఈ జంతువుల **కళేబరములలో కొంచెము** ఒకవేళ నాటాలని రైతు భావిస్తున్న **విత్తుకట్టు విత్తనములమీద** పడితే ఏమౌతుంది? ఆ విత్తనము అపవిత్రమా? దానిని పారేయాలా?

*11:37, 38 నుండి జవాబు:* అది సందర్భముపై ఆధారపడి ఉంటుంది. నేలను ప్రాకు జంతుకళేబరము మాత్రమే దానిని ముడితే, దానిని పవిత్రముగానే పరిగణించవచ్చు, కాబట్టి బహుశ దానిని నాటవచ్చు. అయినప్పటికీ, నీళ్లతో అది తాకబడిన అదే సమయములో అపవిత్రమైన దానితో తాకబడితే, లేదా ఒకవేల అపవిత్రమైన నీటితో తాకబడితే, అప్పుడు అది అపవిత్రముగా పరిగణించబడుతుంది మరియు దానిని పారవేయవలసి ఉంటుంది.

## పవిత్రమైన జంతువు కళేబరమును ముట్టుట ద్వారా అపవిత్రపరచబడడం (11:39, 40)

**39మీరు తినదగిన జంతువులలో ఏదైనను చచ్చిన యెడల దాని కళేబరమును ముట్టువాడు సాయంకాలమువరకు అపవిత్రుడగును. 40దాని కళేబరములో ఏదైనను తినువాడు తన బట్టలు ఉదుకుకొని సాయంకాలమువరకు అపవిత్రుడగును. దాని కళేబరమును మోయువాడు తన బట్టలు ఉదుకుకొని సాయంకాలమువరకు అపవిత్రుడగును.**

**వచనములు 39, 40.** అపవిత్రతను కలుగజేసే సందర్భములను గూర్చి చర్చించే ఈ చర్చలో చర్చించబడిన ఆఖరు విషయము ఇశ్రాయేలీయులు **ఆహారముగా** తీసికొనే

పవిత్రమైన జంతువుల మరణమును గూర్చినది. ఇక్కడ పేర్కొనబడిన జంతువు బలి కొరకు చంపబడినదో లేదా ఆహారము కొరకు చంపబడినదో కాదు; కాని, అది వేరొక విధానములో చనిపోయినది. ఇతర మాటలలో చెప్పాలంటే, అది "సహజ మరణము"ను పొందింది అని చెప్పవచ్చు. దాని కళేబరమును ముడితే, దాని **కళేబరములోని కొంచెమైనను** తింటే, లేదా దానిని వేరొక చోటికి మోసుకొని వెళ్తే అప్పుడు ఆ వ్యక్తి **అపవిత్రుడు.** ఈ అపవిత్రతకు విరుగుడు ఏమంటే ఆ విధముగా అపవిత్రమైనవాడు **తన వస్త్రములను ఉదుగుకొని** మరియు **సాయంకాలము వరకు అపవిత్రుడగును.**

## జీవరాశులను గూర్చిన ఈ విధమైన ఆవశ్యకతలకు కారణము: పరిశుద్ధత (11:41-45)

**41నేలమీద ప్రాకు జీవరాసులన్నియు హేయములు, వాటిని తినకూడదు. 42నేలమీద ప్రాకు జీవరాసులన్నిటిలో కడుపుతో చరించుదానినైనను నాలుగుకాళ్లతో చరించుదానినైనను చాలా కాళ్లుగల దానినైనను మీరు తినకూడదు; అవి హేయములు. 43ప్రాకు జీవరాసులలో దేనినైనను తిని మిమ్మును మీరు హేయపరచుకొనకూడదు; వాటివలన అపవిత్రులగునట్లు వాటివలన అపవిత్రత కలుగ జేసికొనకూడదు. 44నేను మీ దేవుడనైన యెహోవాను; నేను పరిశుద్ధుడను గనుక మీరు పరిశుద్ధులై యుండునట్లు మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొనవలెను. నేలమీద ప్రాకు జీవరాసులలో దేనివలనను మిమ్మును మీరు అపవిత్ర పరచుకొనకూడదు. 45నేను మీకు దేవుడనైయుండుటకు ఐగుప్తుదేశములోనుండి మిమ్మును రప్పించిన యెహోవాను; నేను పరిశుద్ధుడను గనుక మీరును పరిశుద్ధులు కావలెను.**

**వచనములు 41-43.** సాధ్యమైనంత కఠినమగు పరిభాషలో, ఈ గ్రహముపై మనుగడలో ఉన్న **నేలమీద ప్రాకు జీవరాశులను** దేవుని ప్రజలు తినకూడదు అని ఈ నియమము కోరుతుంది. అట్టి జీవరాశులన్నిటిని కూడా ఇశ్రాయేలీయులకు **హేయమైనవిగా** పరిగణించాలి. వాటిలో దేనినీ కూడా తినక తమ్ముతాము **హేయములుగా** లేదా **అపవిత్రులుగా** చెసుకొనకుండా ఇశ్రాయేలీయులు ఉండునట్లు వారికి ఆజ్ఞాపించుటకు మునుపు దేవుడు తాను మాట్లాడుతున్న ఈ "నేలమీద ప్రాకు జీవరాశులను" గూర్చి మరింతగా నిర్వచిస్తున్నాడు.

**వచనములు 44, 45.** ధార్మిక పవిత్రత విషయములలో చాలా అముఖ్యముగా అగుపడునటువంటి నియమములను ఇచ్చిన పిదప, ఈ కట్టడలకు సరియైన కారణమును ఇస్తూ దేవుడు తన స్వభావమును గూర్చి మరియు తన ప్రజలతో ఆయనకున్న సంబంధమును గూర్చిన ఒక అమోఘమైన ప్రకటన చేస్తున్నాడు. క్లుప్తముగా చెప్పాలంటే, దేవుని ఆలోచన ఈ విధముగా ఉంది: (1) "నేను పరిశుద్ధుడను"; (2) "నా పరిశుద్ధత కారణముగా, [ఇశ్రాయేలీయులైన] మీరు కూడా పరిశుద్ధులుగా ఉండాలి"; (3) "పరిశుద్ధులుగా ఉండాలంటే, [ఇశ్రాయేలీయులైన] మీరు పవిత్రతను గూర్చిన ఈ నియమములను పాటించాలి; ధార్మికంగా పవిత్రులుగా

ఉండునట్లు మీరు చేయగలిగినంత మీరు చేయాలి!"

44 మరియు 45 వచనములు chiastic నిర్మించబడి ఉన్నవి (chiastic అనేది ఒక సాహిత్య సాధనం, దీనిలో ఒక ఆలోచనల క్రమం ప్రదర్శించబడుతుంది మరియు తర్వాత రివర్స్ క్రమంలో పునరావృతమవుతుంది).

A1: **నేను మీ దేవుడనైన యెహోవాను; నేను పరిశుద్ధుడను గనుక మీరు పరిశుద్ధులై యుండునట్లు, మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొనవలెను.**

B: **నేలమీద ప్రాకు జీవరాసులలో దేనివలనను మిమ్మును మీరు అపవిత్ర పరచుకొనకూడదు.**

A2: **నేను మీకు దేవుడనైయుండుటకు ఐగుప్తుదేశములోనుండి మిమ్మును రప్పించిన యెహోవాను; నేను పరిశుద్ధుడను గనుక మీరును పరిశుద్ధులు కావలెను.**

ఈ రెండు వచనములలోని మొదటి మరియు ఆఖరు వాక్యములు దరిదాపుగా ఒకే విషయాన్ని చెప్తున్నాయి. ఈ chiastic నిర్మాణములోని మధ్య వాక్యమునకు ప్రత్యేకతను ఇచ్చుటకు ఈ విధమైన నిర్మాణమును ప్రయోగిస్తారు. ఒక విధంగా చూస్తే, ఆ మధ్య వాక్యములో పేర్కొనిన జీవరాశులను గూర్చిన నియమమునకు కారణమును దేవుడు రెండు సార్లు ఇచ్చాడు - ఒకటి ఆ నియమము ఇవ్వడానికి మునుపు మరియు ఆ నియమమును ఇచ్చిన తరువాత మరొకటి.

తన పరిశుద్ధత కారణముగా, దేవుని ప్రజలు పరిశుద్ధులుగా ఉండాలి - ప్రత్యేకపరచబడి, ప్రతిష్ఠపరచబడి, మరియు తన పని నిమిత్తము వేరుపరచబడి ఉండాలి అని దేవుడు ఉద్ఘాటిస్తున్నాడు! తమ పరిశుద్ధమైన స్థితిని చూపుటకు ఒక మార్గము దేవుడు "అపవిత్రములు"గా ఎంచిన నేలమీద ప్రాకు జంతువులను తినకుండా ఉండడమే.

## సారాంశము (11:46, 47)

ఒక మంచి విశదము చేయవలసిన విధిగా, అపవిత్రములైన జీవరాశులను గూర్చి మరియు అపవిత్రతను కలిగించేవాటిని గూర్చి మాట్లాడే ఈ భాగము ఒక క్లుప్తమైన సారాంశముతో ముగుస్తుంది.

**46అపవిత్రమైనదానికిని పవిత్రమైన దానికిని తినదగిన జంతువులకును తినదగని జంతువులకును భేదము చేయునట్లు 47జంతువులనుగూర్చియు, పక్షులను గూర్చియు, జలచరములైన సమస్త జీవులను గూర్చియు, నేలమీద ప్రాకు సమస్త జీవులను గూర్చియు చేసిన విధి యిదే అని చెప్పుమనెను.**

**వచనములు 46, 47.** మునుపటి చర్చ యొక్క ఉద్దేశము ఏయే జీవరాశులు **పవిత్రమైనవి** మరియు ఏయే జీవరాశులు **అపవిత్రమైనవి** అని చెప్పడం మాత్రమే అని దేవుడు చెప్పాడు. ఏ జీవరాశులు **తినదగినవి** (పవిత్రమైన జీవులు) మరియు ఏ జీవరాశులు **తినకూడనివి** (అపవిత్రమైన జీవులు) అనేది ఇశ్రాయేలీయులు

తెలుసుకొనునట్లు ఈ భేదములను దేవుడు స్పష్టపరచాడు.

ఈ అపవిత్రమైన జీవులు ఒకరిని పాపులుగా చేయలేవు. అపవిత్రమైన జీవి యొక్క కళేబరమును ముట్టుట ద్వారా అపవిత్రులైన తరువాత మరలా పవిత్రులుగా మారాలంటే కావాల్సిన ఒకే విషయం కడుగుకోవడం మరియు సాయంత్రం వరకు వేచి ఉండడం.

## 11వ అధ్యాయములో పవిత్రతను గూర్చిన ఈ నియమముల యొక్క ఉద్దేశము

ఈ పవిత్రమైన మరియు అపవిత్రమైన జంతువులను గూర్చిన నియమాలను ఒకడు అర్థంచేసుకొనుటకు ప్రయత్నించిన తరువాత, ప్రశ్న మిగిలి ఉంటుంది: ఈ అధ్యాయములో పవిత్రతకు సంబంధించిన దేవుని నియమాలకు కారణం ఏమిటి?

అనేకమైన సాధ్యతలు సూచించబడ్డాయి: (1) బహుశా ఇశ్రాయేలీయులు విగ్రహారాధనకు సన్నిహితముగా ఉన్న కొన్ని పద్ధతుల నుండి నివారించుటకు ఈ నియమాలు సహాయపడి ఉండవచ్చు. (2) బహుశా అవి ప్రాథమికంగా దేవుని ప్రజలను ఇతరులను వేరుచేయడానికి అయి ఉండవచ్చు. ఇది ప్రాథమిక ఉద్దేశము అవునో కాదో, ఇది ఆ నియమాల యొక్క ఒక ఫలితం. తరువాతి కాలాల్లో, ఒక యూదుడు, కొన్ని ఇతర ఆహారములలో కొన్నింటిని తినని వానిగా గుర్తింపు పొందాడు. (3) ఇశ్రాయేలు ప్రజల సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు ఈ నియమాలు ఇవ్వబడ్డాయి అని బైబిలు విద్వాంసులు సమర్థించే మరొక అవకాశం ఉంది. ఉదాహరణకు, కొన్ని జీవులను అపవిత్రంగా పేర్కొన్నాయి ఈ నియమాలు వ్యాధిని సంక్రమింపజేసేవిగా ఉన్న ప్రాణుల నుండి దేవుని ప్రజలను రక్షించెను. చనిపోయిన జీవిని తాకుట నిషేధించుటకు గల చట్టాలు సూక్ష్మజీవులను మరియు అంటువ్యాధి వ్యాప్తిని నిరోధించుటకు సహాయపడినాయి. 15:26లోని దేవుడు ఇశ్రాయేలుకు ఉన్న ఆయన వాగ్దానమును నెరవేర్చుటకు ఒక మార్గంగా వ్యాఖ్యాతలు ఈ నియమాలను దృష్టించారు:

> మీ దేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని ఆయన దృష్టికి న్యాయమైనది చేసి, ఆయన ఆజ్ఞలకు విధే యులై ఆయన కట్టడ లన్నిటిని అనుసరించి నడచినయెడల, నేను ఐగుప్తీయులకు కలుగజేసిన రోగములలో ఏదియు మీకు రానియ్యను; నిన్ను స్వస్థపరుచు యెహోవాను నేనే అనెను.[11]

ఈ అధ్యాయములో ఉన్న “ఎందుకు?” అను మాటను గూర్చి మనకు తెలిసినదంతా 11:41-45లో దేవుడు చెప్పిన మాట ద్వారానే తెలిసియున్నది.[12] పవిత్రత/అపవిత్రతను గూర్చిన ఆయన నియమాలను అనుసరించుట వలన ఒక విధంగా దేవుని ప్రజల మధ్య పవిత్రతను ప్రోత్సహించినట్లు మనం తెలుసుకుంటాము. పరిచుభ్రత మరియు పరిశుద్ధత అనునవి ఒకే విషయాలు కాదు, కానీ నిరంతరం అపవిత్రంగా ఉండే ప్రజలు పరిశుద్ధ ప్రజలుగా ఉండలేరు. ఇశ్రాయేలీయులు దేవుని యొక్క పరిశుద్ధ ప్రజలుగా ఉండుటకు పవిత్రత యొక్క నియమాలను అనుసరించవలెను లేదా ఉండుట కొనసాగించవలెను. మనం కారణాలు

అర్థంచేసుకోలేనప్పటికీ కూడా, దేవుని యొక్క నియమాలన్నీ మానవుని యొక్క మంచి కొరకు ఇయ్యబడినట్లు మనం నమ్మవచ్చు. తత్ఫలితముగా, లేవీయకాండము 11-15లో ఉన్న పవిత్రత మరియు అపవిత్రతను గూర్చిన నియమాలు అనుసరించుట అనునది ఇశ్రాయేలుకు మంచిది అని మనం ఖచ్చితముగా చెప్పవచ్చు.

## అన్వయము

### ఆరోగ్యంగా జీవించుటకు గల సూచనలు (అధ్యా. 11)

మనం గమనించినట్లు, ఇశ్రాయేలీయుల యొక్క సాధారణ ఆరోగ్యాన్ని, సంక్షేమాన్ని ప్రోత్సహించడమే పవిత్రత, అపవిత్రత నియమాల యొక్క ఉద్దేశం అయితే, అప్పుడు నేటి క్రైస్తవులు మంచి ఆరోగ్యాన్ని అనుభవించుటకు దారితీసే ఈ అవసరాల నుండి కొంత నేర్చుకొనవచ్చు. నిజముగా, ఈ నియమములు - పాతనిబంధనలో కనబడే అన్ని నియమములవలె క్రొత్తనిబంధనలో మరల కనబడవు - మార్గం నుండి తొలగించబడినాయి (కొలస్సీ. 2:14). అవి ఇకమీదట ఏ క్రైస్తవునికి (లేదా ఎవరికైనా) వర్తించవు. అయినప్పటికీ, దేవుడు తన ప్రజల ఆరోగ్యం మరియు శారీరక శ్రేయస్సుపై ఆసక్తి చూపుతున్నాడని అవి సూచిస్తున్నాయి, మరియు ఆ లక్ష్యాన్ని సాధించడానికి మనకు చేయగలిగే మంచి సలహాను అవి అందిస్తున్నాయి. లేవీయకాండము 11-15లో పొందుపరచబడిన సూత్రాలను "ఆరోగ్యవంతమైన జీవితం కొరకు ఉన్న సూచనలు"గా మనం పిలుస్తాము. దేవుడు ఇచ్చిన నియమాలలో నుండి మనకు సలహా ఇయ్యగల కొన్ని మాటలు ఏమిటి? మనం ఆరోగ్యంగా ఉండేందుకు గల కనీస మూడు అలవాట్లను అవి సూచిస్తున్నాయి.

*ఆరోగ్యకరమైన ఆహారమును తినుట.* దేవుడు "పవిత్రమైన" మరియు "అపవిత్రమైన" ఆహారల మధ్య ఇకపై వ్యత్యాసం చూపలేదు, నేడు మనకు వర్తించే లేవీయకాండము 11లో చెప్పబడిన వాటిని గూర్చి నిర్దిష్ట నియమాలను కూడా ఇయ్యలేదు (ఉదాహరణకు, మనం వాలుగచేపను తినవచ్చు!) అయినప్పటికీ, ఇశ్రాయేలీయులు తినేవాటిని గూర్చిన దేవుని యొక్క ఆందోళన అనునది మనం ఆరోగ్యకరమైన వాటినే తినవలెను అనుదానిని సూచిస్తున్నది.

*మన పర్యావరణాన్ని పరిశుభ్రముగా ఉంచుకొనుట.* లేవీయకాండములో "కడుగుకొనుట" అనుదానిపై వక్కాణ స్పష్టముగా ఉన్నది. అపవిత్రమైన మృతదేహాన్ని తాకిన వ్యక్తి పవిత్రమగుటకు తననుతాను శుద్ధిచేసుకొనవలెను. అపవిత్రతతో సంబంధం కలిగియున్నవాడు తన బట్టలను ఉతుకుకొనవలెను. అపవిత్రత అంటుకొనిన గృహ వస్తువులను కడుగవలెను లేదా పగులగొట్టవలెను. చర్మ వ్యాధి వచ్చి మరియు స్వస్థపడిన ఒక వ్యక్తి పవిత్రంగా ఉండులాగున తననుతాను కడుగుకొనవలెను. శారీరక ఉత్సర్గాన్ని అనుభవించిన ఒక వ్యక్తి పవిత్రంగా ఉండులాగున తననుతాను కడుగుకొనవలెను. ఆచారపరమైన అపవిత్రతను తొలగించుటకు శుద్ధిచేసుకొనుట అనునది అవసరమైయున్నది.

శుద్ధి - అనగా ఆచారపరమైన అపవిత్రతను తొలగించుట కాదు, సూక్ష్మజీవులు

తెస్తున్న వ్యాధులను తొలగించుకొనుట అను ప్రాముఖ్యతను ఆధునిక శాస్త్రం అంగీకరిస్తుంది. జలుబు లేదా ఫ్లూ నుండి తప్పించుకొనుటకు మనం చేయవలసిన ప్రాముఖ్యమైన విషయం ఏమనగా మన చేతులను తరచూ కడుగుకొనవలెను అనునది మనలో చాలామంది వినియుంటాము.

ఇటీవల సంవత్సరాలలో, కొన్ని రకాల క్యాన్సర్లను అభివృద్ధి చేయుటకు అగ్నిమాపకదళ సిబ్బందులు ఎక్కువగా ఉన్నారు అని, టెలివిజన్ వార్తా కార్యక్రమం పేర్కొంది. ఎందుకు? ఎందుకనగా మంటలతో పోరాడే వారి పనిలో, వారు తరచూ అగ్ని మరియు పొగతో సంబంధం ఉన్న కాన్సర్ కలుగజేసేవాటితో (carcinogens) సంబంధం కలిగి ఉంటారు. స్థానిక అగ్నిమాపకదళ సిబ్బందికి ప్రణాళికాబద్ధమైన పరిష్కారం ఏమనగా, ప్రతి ఒక్క ఉపయోగం తరువాత అగ్నిమాపక సిబ్బంది యొక్క దుస్తులను శుద్ధి చేసి ఆ తరువాత అగ్నిమాపక సిబ్బందులు నివసించే ప్రాంతానికి దూరముగా అవి తగిలించులాగున, ఏర్పాట్లు చేయుచున్నామని అగ్నిమాపక సిబ్బంది నాయకుడు వివరించాడు. (అగ్నిమాపక సిబ్బంది అగ్నిలోకి లేదా పొగలోకి వెళ్లి వచ్చిన తరువాత కూడా తమ్మునుతాము కడుగుకోవాలి.) ప్రతిపాదిత నిబంధనల ప్రకారం, శుద్ధి చేసుకొనుట అనునది క్యాన్సర్ పొందడం నుండి అగ్నిమాపకదళాలను కాపాడుటలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

మనం ఆరోగ్యంగా ఉండాలి అనుకుంటే, మనం నివసించే పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచుకొనవలెను. (ఒక సాధారణ సామెత చెప్పుచున్నట్లు), పరిశుభ్రత అనునది నిజముగా "దైవభక్తి పక్కన" రాదు, కానీ ఇది మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి ఒక ముఖ్యమైన మార్గం.

*కాలుష్యం నుండి మనలను మనం వేరుపరచుకొనుట.* లేవీయకాండము యొక్క ఈ భాగములో, "అపవిత్రతకు" సంబంధించిన - వ్యక్తి లేదా వస్తువు - ఇతరుల నుండి కొంత సమయం వేరుగా ఉండవలెను - అనుదానిని గూర్చి అనేక సూచనలు మనం కనుగొంటాము. అంటువ్యాధి కలిగియున్న ఒక వ్యక్తి ఇతరుల నుండి తనను తాను బంధించుకొని లేదా వేరుగా ఉంచుకొనుట అనునది నేటికి కూడా మంచి ఆలోచనే. మోషే నియమం ప్రకారం, "కుష్ఠు" (ఏ విధమైన చర్మ వ్యాధియైన) వ్యాధి కలిగియున్న వ్యక్తి ఇతరులకు అది వ్యాపించకుండులాగున వారినుండి వేరుపరచబడవలెను. ఆ రోగము నుండి అతడు విడిపించబడేంత వరకు అతడు ఇతరుల నుండి దూరముగా నివసింపవలెను.

ఈ జాగ్రత్తలను గూర్చిన జ్ఞానం నేడు విశ్వవ్యాప్తంగా గుర్తించబడింది. ఉదాహరణకు, ఒక ఘోరమైన వైరస్ కలిగియున్న ఒక రోగి, ఆసుపత్రిలో ఒక ఏకాంతమైన గదిలో ఉంచబడతాడు. వైద్యులు మరియు ఆసుపత్రులు ఇతర సంక్రమణ వ్యాధులతో ఇంతే సమానంగా వ్యవహరిస్తారు. మన వ్యక్తిగత జీవితాలలో, మనకు అనారోగ్యము వ్యాపింపజేసే వారి నుండి దూరంగా ఉండుటకు ఇటువంటి చర్యలను తీసుకోవాలి. అదేవిధంగా, మనము అంటువ్యాధి కలిగి ఉన్నప్పుడు మనం విడిగా ఉండాలి.

లేవీయకాండము 11-15లో ఉన్న విషయాలను అనుసరిస్తే ఆరోగ్యవంతంగా ఉండుటకు అవి మనకు సందేహములేకుండా సహాయపడతాయి. అయితే, మనం ఈ విషయాలతో పాటు మూడు ఇతర పరిశోధనలు చేయవలెను.

*పాత నిబంధన చట్టాలేవీయూ నేడు క్రైస్తవులను నిర్బందించలేవు.* "పవిత్రమైన" ఆహారాలకు సంబంధించిన నియమాలు తినుటకు అనుచితమైనవని మనం అనుకోవచ్చు, ఉదాహరణకు, పీతలు లేదా పంది మాంసం; కానీ ఇవి ఒక ఆత్మీయమైన నిబంధనలుగా ఎవరిమీద రుద్దలేము.

*భౌతిక ఆరోగ్యమును గూర్చి ఆందోళన కలిగియుండాలి అనుటకు క్రైస్తవులకు బైబిలు సంబంధమైన కారణాలు ఉన్నాయి, కానీ క్రొత్తనిబంధనలో ఎలా ఆరోగ్యంగా ఉండాలి అనుదానిపై ఎలాంటి సంపూర్ణ నియమాలు లేవు.* క్రైస్తవుడు తన ఆరోగ్యమును గూర్చి జాగ్రత్తపడాలి ఎందుకనగా అతని దేహం "పరిశుద్ధాత్మ యొక్క దేవాలయం" (1 కొరింథీ. 6:19, 20) మరియు అతడు తన శరీరమును దేవునికి "సజీవ యాగముగా" సమర్పించుకొనవలెను (రోమా. 12:1). అయితే, మన శరీరాలను ఆరోగ్యంగా ఉంచుకొనుటకు మనం ఏమి చేయాలి అనుదానిని గూర్చి క్రొత్తనిబంధన మనకు ఏమి తెలుపదు. ఎలా చేయుట ఉత్తమమో తెలుసుకునేందుకు దేవుడు మనకే వదిలేసాడు.

*మన భౌతిక శరీరాలను చూచుకొనుట కన్నా ఎంతో ప్రాముఖ్యమైన దానిపై బైబిలు దృష్టి పెడుతుంది: అదేమనగా మనం పరలోకమునకు వెళ్ళులాగున పాపమూ నుండి మన ఆత్మలను రక్షించుట!* కాబట్టి, దృక్పథంలో ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు ఈ సూత్రాలు ఉండాలి. భూమిమీద ఆరోగ్యకరమైన జీవితం కలిగియుండుట అనునది మంచిది; కానీ ఆత్మీయముగా జీవించుట అనునది ఉత్తమమైనది, మరియు పరలోకములో నిత్య జీవం కలిగియుండుట అనునది అత్యంత ఉత్తమమైనది.

---

సూచనలు

[1]ఈ అధ్యాయములోని మొదటి కొన్ని వచనాలలో చెప్పబడిన "జంతువులు" అనునవి కొన్నిసార్లు వ్యాఖ్యానికులచే "నాలుగు కాళ్ళ జీవులు"గా చెప్పబడినవి, అనగా అవి నాలుగు కాళ్ళు కలిగియున్నవని అర్థము. [2]"షాఫాను" అనగా సీనాయి, ఉత్తర ఇశ్రాయేలు మరియు మృత సముద్రం చుట్టూ ఉన్న ప్రాంతం యొక్క ద్వీపకల్పంలో కనిపించే ఒక చిన్న, పిరికి, బొచ్చుగల జంతువు (హైరెక్ సిరియకస్). అది KJV; NJBలో "కోనీ" అని మరియు NRSV; REBలో "రాక్ బాడ్జర్"గా కూడా అనువదించబడినది. షాఫాన్లు మరియు కుందేళ్ళు పశువులు చేసేవిధంగానే చెత్తను నమిలి నెమరువేసుకోవు అని కొందరు చెప్పారు; అవి నిజమైన నెమరువేయు జంతువులు కావు. అయితే, అవి నమిలే విధానం విధానం చూస్తే వాటిలాగానే కనబడతాయి. శాస్త్రీయ ఖచ్చితత్వాన్ని లేఖనభాగం ప్రకటించదు; కానీ ఇది ఒక పరిశీలకుడు ఒక పవిత్రమైన జంతువును ఎలా గుర్తించాలో తెలుసుకునేందుకు ఇది సాధ్యపడుతుంది. [3]"చెవులపిల్లి" "కుందేలు"గా కూడా అనువదించవచ్చు (NRSV; NJB; REB). [4]ఇశ్రాయేలీయులు వారి గెలుపు ద్వారా ఐగుప్తును విడిచి మరియు వాగ్దాన భూమిలో స్థిరపడిన దగ్గర నుండి, ఒంటె అనునది వారికి భారంగా ఉన్న ఒక ముఖ్యమైన మృగం కాదు. [5]"నిషేధించబడిన వర్గానికి పడిపోతున్న జంతువులతో సంబంధం కలిగి యుండుట అనునది జీవించి ఉన్నంత కాలం ఒక వ్యక్తిని అపవిత్రపరచలేదు" (John H. Hayes, "Leviticus," in *Harper's Bible Commentary*, ed. James L. Mays [San Francisco: Harper & Row, 1988], 167). [6]R. Laird Harris, "Leviticus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1990), 572. [7]R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.:

Inter-Varsity Press, 1980), 129. [8]See Jacob Milgrom, "The Book of Leviticus," in *The Interpreter's One-Volume Commentary on the Bible*, ed. Charles M. Laymon (Nashville: Abingdon Press, 1971), 75. [9]"భూమి పురుగులను" Roy Gane ఈ విధంగా నిర్వచించారు: "భూమికి సమీపముగా ఉన్న చలనంతో ఉన్న జీవులు: ముఖ్యంగా సరీసృపాలు, కానీ కొన్ని ఎలుకలు (మౌస్) మరియు తక్కువ - స్లుప్త క్షీరదాలు (ముంగిస)" (Roy Gane, *Leviticus, Numbers*, The NIV Application Commentary [Grand Rapids, Mich.: Zondervan, 2004], 206). 11:42 అనునది "కీటకాలు, పాములు, బల్లులు, పురుగులు, గొంగళిపురుగులు మరియు అలాంటి వాటిని చేర్చుటకు సమూహ విషయాల యొక్క భాగమును విస్తరింపజేసినది" అని Harrison చెప్పారు. (Harrison, 132.) [10]Clyde M. Woods and Justin M. Rogers, *Leviticus-Numbers*, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 2006), 87. చనిపోయినది ఏదైనా సరే వీటిని కలుషితం చేస్తే, నీటి బుగ్గలు, నీటి తొట్టెలన్నీ అపవిత్రముగా ఉంటాయి, ఎందుకనగా వాటిని అపవిత్రమైనవాటి నుండి జాగ్రత్తగా ఉంచుట అనునది అసాధ్యము.

[11]Harris రాసినట్లు (Harris, 569), Harrison ఈ అభిప్రాయానికి అనుకూలముగా వ్రాసారు (Harrison 121-30). [12]15వ అధ్యాయములో చెప్పబడిన పవిత్రత మరియు అపవిత్రతను గూర్చిన నియమాల యొక్క కారణమును లేవీయకాండము 15:31 ఇస్తుంది.

## పవిత్రమైన మరియు అపవిత్రమైన జీవుల యొక్క నిర్వచనము

| శ్రేణి | పవిత్రమైన | అపవిత్రమైన |
|---|---|---|
| **జంతువులు** (లేవీ. 11:3–8; ద్వితీ. 14:6–8) | రెండు లక్షణాలు: 1. డెక్కలు గలవి 2. నెమరు వేయునవి | రెండు "శుద్ధ" లక్షణాలను పాటించనివి |
| **చేప** (లేవీ. 11:9–12; ద్వితీ. 14:9, 10) | రెండు లక్షణాలు: 1. రెక్కలు 2. పొలుసులు | రెండు "శుద్ధ" పరిమాణములను పాటించనివి |
| **పక్షులు** (లేవీ. 11:13–19; ద్వితీ. 14:11–20) | ఏవి ప్రత్యేకముగా నిషిద్ధమైనవికావు | వేటాడు పక్షులు; కళేబరమును తిను పక్షులు |
| **రెక్కలుగల చరములు** (లేవీ. 11:20–23) | మిడతల సంతతికి చెందినవి | "నాలుగు కాళ్లతో" నడచునవి |
| **ప్రాకు జీవరాసులు** (లేవీ. 11:29, 30) | ఏవి తినకూడదు | అన్ని |